https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12    శుక్రవారం అక్టోబర్ 20-2023    https://vijayamdaily.com






### ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం

# నాదే బాధ్యత..

- 24వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ
- కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరిన 50 కుటుంబాలు..
- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ

2లో..



### సండ్రను గెలిపించే బాధ్యత

# మనందరిపై ఉంది

- సన్నాహక సమావేశంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారథిరెడ్డి
- బీఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు : సండ్ర



(సత్తుపల్లి-విజయంన్యూస్)

ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు. సత్తుపల్లిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యని గెలుపును 2లో..



# ఖబర్దార్ పొంగులేటి...

- హెచ్చరించిన కూసుమంచి గిరిజన సంఘం నాయకులు
- మా గిరిజనులు పై తప్పుగా మాట్లాడిన పొంగులేటి గిరిజన జాతికి క్షమాపణలు చెప్పాలి 6లో..
- మా గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బ కొడితే సహించం

(కూసుమంచి-విజయం న్యూస్)

బంజార గిరిజనులను అవమానిస్తే ఊరుకునేది లేదని, పొంగులేటి నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని,

# మా మద్దతు తుమ్మలకే

- పలువురు ప్రముఖులు ఇండ్లకు వెళ్లి కలిసిన మాజీ మంత్రి తుమ్మల
- వెళ్లిన ప్రతి చోట జననీరాజనం
- వివిధ పార్టీల నాయకులు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- ఖమ్మం పట్టణంలో సుడిగాలి పర్యటన





(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మీ ఆదరభిమానాలు చూస్తుంటే ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల్ని వారి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై మద్దతు కోరారు. వారు సానుకూలంగ స్పందించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్‌ని, ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు బోడెపూడి. శైలజ అజయ్ కుమార్‌ని, బిలీఫ్ హాస్పిటల్ డాక్టర్ రమాదేవిని, డాక్టర్ బాబురావుని, మాజీ కౌన్సిలర్ నిర్మలని, మచ్చ లక్ష్మిని, బీసీ సంఘం సీనియర్ నాయకులు మేకల బిక్షమయ్య, 2లో..

## భద్రాచలంలో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

– ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతామధు

– బీఆర్ఎస్ కు చర్చిపాస్టర్స్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏకగ్రీవ మద్దతు

(భద్రాచలం-విజయంన్యూస్)

భద్రాచలంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతామధు జోస్యం చెప్పారు. 6లో..

# ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం నాదే బాధ్యత..

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

ఇక్కడ ప్రజల అభివృద్ధి సంక్షేమం నా బాధ్యత అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.. చెప్పింది చేసి చూపించిన ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఒక కార్పొరేటర్ కేవలం తమ స్వార్థం కోసమే కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడం జరిగింది.. పోతే పోనీ.. పోయింది వ్యక్తి మాత్రమే.. పార్టీ నాయకులు, కార్యకర్తలు మనతోనే ఉన్నారని వెల్లడించారు. ప్రజలకు అన్ని తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలి.. ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఇప్పటి వరకు ఎవరు అభివృద్ధి చేశారో అన్ని తెలుసని వ్యాఖ్యానించారు. ఖమ్మం నగరంలో గడచిన 9 ఏళ్లలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి కళ్యాణలక్ష్మీ/షాది ముబారక్ పథకాన్ని ప్రతి ఇంటికి తీసుకొచ్చి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఒక్కో వ్యక్తికి ఆరు కేజీల సన్న బియ్యం, కేసీఆర్ భీమా రూ.5 లక్షలు, ఆ రక్ష పథకం రూ.5 లక్షల నుండి రూ.15 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మీ పథకం, ప్రతి పేద వాడికి విద్యా వైద్య ను అందిస్తున్న ప్రభుత్వ కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి అందించే బాధ్యత నాదే అని, మళ్ళీ నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మా డివిజన్ నాయకుడు రెహమాన్ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ లు మక్బూల్, దాదే అమృతమ్మ, నాయకుడు పిల్లి విజయ్ పాల్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కదారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రెటరీ చందు, నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రెటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రెటరీ అమీర్ పాషా తదితరులు ఉన్నారు.



### కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు..

ఖమ్మం నగరం ముస్లిం మైనార్టీ దూదేకుల వృత్తి సంక్షేమం సంఘం నగర అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్ అధ్వర్యంలో 21వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి చేరారు. చేరిన వారికి ఎస్.కే. సైదులు, ఎస్కె.సజ్జు, రేష్మా, సయ్యద్,సోన్డు, సైదాన్, సల్మా, సైదాబి, మల్సూర్ బీ, బాబీ, ఆఫ్రీన్, సుభాన్, నూర్జహాన్, ఫాయజ్, ఆఫ్రోజ్, ప్రణయ్, అభినయ, వెంకటేష్, అక్రం, నూర్జహాన్, సలీమ, మున్నా, కాలీషా, నజ్రీన్ తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ కోసం అన్ని చేసింది

బీఆర్ఎస్ ప్రభుత్వం ముసిం మైనార్టీ సంక్షేమం కోసం అనేక పనులు చేసిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు. ముఖ్యంగా మైనార్టీ బంధు పథకం ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూ.లక్ష రుణంగా కాకుండా తిరిగి చెల్లించకుండా గ్రాంట్ ను అందిస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం కుటుంబాలందరికీ ఈ పథకాన్ని అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. డ్రైవర్ కమ్ ఓనర్ పథకం ద్వారా కార్లు అందించి యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని ఇది నిరంతర ప్రక్రియ అని ఇలా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇంట్లో మహిళల కోసం కుట్టు మిషన్ నేర్చుకున్న వారికి ఉచితంగా ఇటీవలే 400 కుట్టు మెషీన్ లు పంపిణి చేశామని, అవసరం అయిన మేరకు అందిస్తామని, మన ప్రభుత్వం వచ్చాకా అన్ని పథకాలు యధాతథంగా కొనసాగుతాయని వివరించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలన్న ఇలాంటి ఆలోచన చేశారా చెప్పాలన్నారు. పేద ముస్లిం సంక్షేమం ను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుని వదిలేసే ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, షకీన, ఇస్సాక్, కార్పొరేటర్ మక్బూల్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్ ఉద్దీన్, ఫాయాజ్, సలీం, సిటీ లైబ్రరీ ఛైర్మన్ ఆరిఫ్, షంశుద్దీన్, నజీముద్దీన్, సిద్దా సాహెబ్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.

### ఖమ్మం నగర ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు : మంత్రి

ఖమ్మం నగరం 27వ డివిజన్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు.. ఖమ్మం నగర ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, మనకు ఓట్లు వేయాల్సిందే ప్రజలు.. ప్రభుత్వం చేసిన మంచి వారికి తెలుసునన్నారు. మనం చేయాల్సింది ఇంటింటికీ వెళ్ళి చేసిన అభివృద్దిని వివరించి ఓటు అడిగితే చాలు అన్నారు. గడచిన 9ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమం, అభివృద్ధి పొందని గడప లేదన్నారు. మన సంక్షేమమే మనకు శ్రీరామ రక్షగా నిలుస్తుంది అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని అవరోధాలు సృష్టించినా అంతిమ విజయం మనదే అనే స్పష్టం చేశారు. మనం కలసికట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, అన్ని నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్జేసీ కృష్ణ, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, వినోద్ పటేల్, గరికపాటి వేంకటేశ్వర రావు, మాటూరి లక్ష్మీనారాయణ, తిరుపయ్య, దోన్వాన్ రవి, దదాల రఘు, యర్రా అప్పారావు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# మా మద్దతు తుమ్మలకే



(మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖ ఆడిటర్ వ్యాపారవేత్త, ఈశ్వరప్రగడ హరిబాబుని, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ కె వి కృష్ణారావు ఇంటిదగ్గర పలు వివిధ పార్టీల నాయకులతోపాటు పాత తరపు తెలంగాణ ఉద్యమ నాయకుడు విద్యాసాగర్ ని, బిసి నాయకులు వీరభద్రంని , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ప్రేమ్ చంద్ర నాయక్, రాంబాబు నాయక్, ఏర్పాటుచేసిన సమావేశం లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చినందుకు ఈసారి మీరంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలో తీసుకురావాలని కోరారు. శ్రీ టౌన్ ప్రాంతంలోని చెందిన సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతోపాటు నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. మరోవైపు ఖమ్మం పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు సమీనా ఖయ్యూం ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై వారి మద్దతు కోరడం జరిగినది. పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పట్టణ మాజీ అధ్యక్షులు దీపక్ చౌదరి ని కూడా వారి ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

### నిరంకుశ నాయకుడిని ఇంటికి పొరదోలే సత్తా తుమ్మలకే ఉంది : సంతోష్

గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఖమ్మం నియోజకవర్గంలో పనిచేస్తూ అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలపై ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్న అజయ్ కుమార్ లాంటి నిరంకుశ మంత్రిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైనది. తుమ్మల ఖమ్మం లో పోటీ చేస్తే ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ తరపున బూత్ కమిటీ తరపున నిస్వార్థంగా పనిచేసే గెలిపించుకుంటామని వాపోయారు.

### ఉద్యోగ సంఘం నాయకుడు ఏలూరి శ్రీనివాస్ రావును కలిసిన తుమ్మల

తెలంగాణ ఉద్యమ ఉద్యోగ సంఘం నాయకుడు ఏలూరు శ్రీనివాసరావుని వారి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మల నాగేశ్వరరావు, ఈ సందర్భంగా ఆయన్ను అభినందించారు. అనంతరం రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని.లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, బాలగంగాధర్ తిలక్,నాయకులు సాదు రమేష్ రెడ్డి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణ రావు, మిక్కిలేని మంజుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సండ్రను గెలిపించే బాధ్యత మనందరిపై ఉంది

(మొదటి పేజీ తరువాయి..)

కాంక్షిస్తూ సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన సత్తుపల్లి టౌన్, రూరల్, వేంసూరు మండలాల నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని వారికి అందిన సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి తెలుపుతూ కారు గుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ని గెలిపించుకోవాలని కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు. తాను ఒక కార్యకర్తల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం పనిచేస్తున్నారు.

# కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు



### మూడవ రోజు మహిళా ఉద్యోగుల సంబురం

**ఖమ్మం, అక్టోబర్ 19(విజయంన్యూస్):**

నూతన కలెక్టరేట్‌లో ప్రతిరోజూ వినూత్నంగా జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకలు మూడోరోజు మహిళా ఉద్యోగులు సంబురంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో ఎన్నికల భావనతో చేపట్టిన ముగ్గుల పోటీల్లో మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల సంబంధ లోగో, సి విజిల్, నినాదాలతో ఉద్యోగినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ముగ్గులను ఆసక్తిగా తిలకించి, పాల్గొన్నవారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సి విజిల్ ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్లోడ్ చేసుకోవాలని, యువతకు అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని అన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతిఒక్కరు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, డిఆర్డీఓ విద్యాచందన, డిడబ్ల్యూఓ సుమ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయం ఎఫెక్ట్



### గ్రావెల్ తవ్వకాలకు అనుమతి లేదు

**విజయం కథనానికి స్పందించిన తహసీల్దార్**

**చర్యలు తీసుకోవాలని గిర్దావర్ కు ఆదేశించిన తహసీల్దార్**

(పినపాక-విజయంన్యూస్)

పినపాకలోని గ్రావెల్ తవ్వకాలకు అనుమతి లేదని, తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పినపాక తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్, పోలీస్ స్టేషన్ పక్కన గల పొలాల మధ్య నిర్మించే పెట్రోల్ బంక్ కు, అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని బయ్యారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ - %×% బాలకృష్ణ తెలిపారు. పినపాక తహసిల్దార్ ఆదేశాల మేరకు, గురువారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ లో అక్రమంగా తవ్వకాలు జరిపి పెట్రోల్ బంక్ కు తరలించిన గ్రావెల్ ను పరిశీలించి మాట్లాడారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు గ్రావెల్ తవ్వకాల కోసం తమ వద్ద ఎటువంటి అనుమతులు పొందలేదని, ఈ గ్రావెల్ సుమారు రెండు వందల లారీల పైగానే ఉంటుందని ఈ విషయాన్ని మైనింగ్ అధికారులకు తెలియజేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతామన్నారు. ఎవరైనా గ్రావెల్ లేదా ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# హస్తం గూటికి 50 కుటుంబాలు

**మొదటి విడత దళిత బంధు లబ్ధిదారుడు కుమ్మరి వెంకటేశ్వర్లు కూడా జంప్**

**కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**(పినపాక-విజయం న్యూస్)**



పినపాక మండలం మేజర్ గ్రామపంచాయతీ జానంపేట గ్రామంలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. జానంపేట గ్రామపంచాయతీలో కొందరు బిఆర్ఎస్ నాయకుల పనితీరు నచ్చక, గ్రామంలోని సుమారు యాభై కుటుంబాల వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మొదటి విడతలో దళిత బంధు పొందిన కుమ్మరి వెంకటేశ్వర్లు కూడా కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై, పేదల రాజ్యం రావాలన్న ఆకాంక్షతో గ్రామాలకు గ్రామాలు కాంగ్రెస్ పార్టీని ఆశ్రయిస్తున్నాయన్నారు. 2023 లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలను పక్క నెరవేర్చుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ అధ్యక్షులు గోడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## ఆర్జేసీ కృష్ణను సన్మానించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా గుండాల(ఆర్జేసీ) కృష్ణ ని నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. ఈ మేరకు గురువారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త ఆర్జేసీ కృష్ణ, సమన్వయ కమిటీ(వార్ రూమ్) సభ్యులుగా ఉప్పల వెంకట రమణ, ఎండి ఖమార్, చింతనిప్పు కృష్ణ చతన్య, పులిపాటి ప్రసాద్, చిత్తరు సింహాద్రి యాదవ్, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బా రావు, యాతకుల భాస్కర్, బోయినపల్లి కృష్ణమూర్తి, పోలీస్ వెంకన్న లకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని అని ధీమా వ్యక్తం చేశారు.



## ప్రజలకు మేలు కోరేది బీఆర్ఎస్ మేనిఫెస్టో

**కూసుమంచి మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం పోచారం, కిష్టాపురం, తురకగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టో పై అవగాహన కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్,ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణా రెడ్డి రైతు కన్వీనర్ బానోత్ రామ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ శేఖర్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల మేలు కోరే మేనిపెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ మేనిఫెస్టోను చూసిన కాంగ్రెస్ నేతలకు కండ్లు బైర్లు కమ్ముతున్నాయని విమ్మర్శించారు.

## ఇల్లందులో భారీ చేరికలు

**బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్లో చేరికలు**

**మాజీ కౌన్సిలర్‌తో సహా మన కుటుంబాలు చేరిక**

**(ఇల్లందు-విజయంన్యూస్)**



కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ప్రవాహం కొనసాగుతుంది. నిన్నటికి నిన్న బయ్యారంలో బిఆర్ఎస్ కు స్థానిక ప్రజా ప్రతినిధులు భారీ షాక్ నివ్వగా,గురువారం ఇల్లందులో పెద్ద ఎత్తున జడ్పీచైర్మన్ కోరం కనకయ్యకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన సమక్షంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నాయి.మాజీ కౌన్సిలర్ సరోజతో సహా పదుల సంఖ్యలో కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు అనివార్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీని స్పష్టం చేశారు.కాంగ్రెస్ రూపొందించిన ఆరు పథకాలు అమోఘమని ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రత్యర్థి పార్టీలు మల్ల గుల్లలు పడుతున్నాయని ఎద్దేవా చేశారు రానున్న రోజుల్లో గార్ల, బయ్యారం, కామేపల్లి, టేకులపల్లి,ఇల్లందు మండలం, పట్టణంతో సహా పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నాయకులు పాల్గొన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# ఖమ్మంలో నీచ,నికృష్ట రాజకీయాలు

- బలవంతపు చేరికలు ఎందుకు.. దమ్ముంటే ప్రజల్లోకి వెళ్లండి..
- కాలం చెల్లిన నాయకుడికి ప్రజలే గెట్టిగా బుద్ధి చెబుతారు.
- ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలో కొందరు నాయకులు నీచ, నికృష్ట రాజకీయాలకు తెరలేపారు.. బలవంతంగా చేరికలతో ఏం సాధిస్తారు.. దమ్ముంటే ప్రజల్లోకి వెళ్ళి వారి మన్ననలు పొందాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 4, 47, 48వ డివిజన్ లో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన అన్నదానం, కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మంలో ఎన్నడూ లేని విధంగా మా పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వాళ్ళను బలవంతంగా కండువాలు కప్పిడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఎన్నడూ లేని విధంగా ఇక్కడ నీచ, నికృష్ట రాజకీయాలు చేసి గెలవాలని చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలే మీకు గెట్టిగా సమాధానం చెప్పడం ఖాయమన్నారు. మీపై అభిమానం ఉంటే బలవంతపు చేరికలు ఎందుకని ప్రశ్నించారు. మీకు అంత దమ్ము, సత్తా ఉంటే వాళ్ళే వస్తారు కదా.. ఇష్టం




లేకుండా చేస్తే దాని అర్థం మారిపోతుంది అని చురకలు అంటించారు. పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ఖమ్మం నగరంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం విరివిగా అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 8750 చెక్కులను ఆయా కుటుంబాలకు మోటార్ సైకిల్ పై వెల్లి ఇంటింటికీ వెళ్లి చీర, సారే పెట్టి అందజేశామని గుర్తు చేశారు.. ఇక్కడ కాలం చెల్లిన నాయకులు, పక్క చూపులు చుసి అక్కడ తరిమెస్తే ఇక్కడికి వచ్చిన నాయకులు మీ ముందుకు త్వరలో వస్తున్నారని, వాళ్లకు కేవలం రాజకీయ అవకాశవాదమే తప్ప ఇక్కడ ప్రజలపై ఏ మాత్రం ప్రేమతో కాదని చెప్పారు. ఖమ్మం ప్రజలు వ్యతిరేకించిన నాయకుడు, పాలేరు ప్రజలు చిత్కరించిన నాయకుడు ఇప్పుడు మళ్లీ ఖమ్మంలో హేయమైన రీతిలో అక్రమ కండువాలు కప్పినంత మాత్రాన మీ వారు అయిపోతారా అని ప్రశ్నించారు. డివిజన్ లో రాజీవ్ గుట్ట ప్రాంత వాసులకు జీవో నెంబర్.58 ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చి, వారందరికీ గృహలక్ష్మి పథకం ను మంజూరు చేసామని పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతంకు వచ్చిన సందర్భంలో ఇక్కడ పరిస్థితులు అత్యంత అధ్వానంగా ఉన్న విషయం గుర్తు చేశారు. కానీ ఒక్కొక్కటిగా పరిష్కరించుకునే రాజీవ్ గుట్ట ను అద్భుతంగా తిర్చిదిద్దినం అని చెప్పారు. పేద ప్రజలపై మాకున్న చిత్తశుద్ధి వారికి చేసే పనుల్లో చూపిస్తామని, మాటలు చెప్పి తప్పించుకోవడం మాకు తెలవదు అన్నారు. అనంతరం కల్వొడ్డు సెంటర్ లో ఎర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ను మంత్రి పువ్వాడ



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఒంటికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల దయాకర్, మాజీ కార్పొరేటర్ ఉట్కురు సుజాత రవికాంత్, పగడాల నాగరాజు, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట గోవిందమ్మ రామారావు, నాగండ్ల కోటి, నాయకులు జోగుపర్తి ప్రభాకర్, బొల్లి రాములు, బిక్షం, మాటేటి నాగేశ్వరరావు, కన్నం ప్రసన్న కృష్ణ, తోగారు భాస్కర్, ఫ్రాన్సిస్, మల్సూర్,



అరెంపుల వీరభద్రం, వలి, నారమళ్ళ వెంకన్న ఉన్నారు.

# కాంగ్రెస్‌లోకి పోలేదు.. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం..

## బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం. మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీ సుజాత రవి కాంత్.




(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మా ప్రమేయం లేకుండా బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పి ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హేయమైన చర్య అని మాజీ కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీ సుజాత రవికాంత్ ధ్వజమెత్తారు. ఖమ్మం నగరం డివిజన్ లో జరిగిన సమావేశం వద్దకు వచ్చి మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. గురువారం సాయంత్రం మా అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చి తమ వెంట తెచ్చుకున్న కండువాలు మెడలో వేసి ఫోటోలు తీయడం సిగ్గుచేటన్నారు. కనీసం మా అనుమతి కూడా అడగకుండా ఇలా దౌర్జన్యంగా పార్టీలోకి బలవంతంగా ఎందుకు తీసుకోవడం అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీలోని కొనసాగుతున్నామని స్పష్టంగా చెప్పినప్పటికీ బలవంతం చేరుకోవడం పెద్ద మనిషి హెూదాలో ఉన్న తుమ్మల నాగేశ్వర రావు ఇలా చేయడం పద్ధతి కాదని హితవు పలికారు. మేము బీఆర్ఎస్ పార్టీలో గౌరవంగా కొనసాగుతున్నామని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇక ముందు కూడా చేస్తామని స్పష్టం చేశారు. దయచేసి తప్పుడు ధోరణిలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇలాంటి బలవంతపు చేరికలు చేయొద్దు అని సూచిస్తున్నామని చెప్పారు. పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.


# మీ చేరిక మాకెంతో సంతోషం..!




- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- కేశవాపురం ఇన్ చార్జ్ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ లోకి చేరిక

(కూసుమంచి-విజయం న్యూస్)

ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటును కోరుతూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషించదగిన పరిణామమని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామ ఇన్ చార్జ్ సర్పంచ్ ధరావత్ కోటమ్మ, భద్రు దంపతులతో పాటు వార్డు మెంబర్ ధరావత్ రాంబాబు, నాయకులు ధరావత్ శ్రీను, ధరావత్ కృష్ణ, ధరావత్ బావుసింగ్ తదితరులు జిల్లా నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, సొసైటీ డైరెక్టర్ తాళ్ళూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఇంకా నలభై రోజులు మాత్రమే మిగిలిపోయి ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలె కాంగ్రెస్ పార్టీ విజయానికి పెట్టుబడి అని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో హస్తం పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరు నేటి ప్రభుత్వాన్ని, గత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బేరేజు వేసుకోవాలని, ప్రజలందరికి న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ రాజ్యమేనని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే గిరిజనులందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మణ్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, బానోత్ వినోద్ తదితరులు ఉన్నారు.



# ఈవీఎంల భద్రత చాలా అవసరం

## బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల భవనాలను పరిశీలించిన కలెక్టర్, సీపీ



ఖమ్మం, అక్టోబర్ 19(విజయం న్యూస్):

రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా వైరా నియోజకవర్గానికి సంబంధించి ఇవిఎం ల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల భవనాలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి గురువారం పరిశీలించారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రాండమైజేషన్ తదుపరి ఇవిఎంలు రానున్నట్లు వారు తెలిపారు. మొదట రెసిడెన్షియల్ కళాశాలకు సంబంధించి నూతన భవనాన్ని పరిశీలించి, ఇవిఎం స్ట్రాంగ్ రూం, కమీషనింగ్ కు అనువైన గదుల గురించి పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్థుల గదులు అన్ని పరిశీలించి, గదుల నిడివి, ఇవిఎం ల భద్రపర్చడం గురించి ఆలోచన చేశారు. అనంతరం రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలకు సంబంధించి ఉన్న పాత భవనాలను పరిశీలించారు. డైనింగ్, డార్మిటరి, ఇతర గదులు పరిశీలించి, పాత భవనాల్లోనే ఇవిఎం, స్ట్రాంగ్ రూం ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూంకు సంబంధించి ఒక తలుపు మాత్రమే ఉంచి, మిగతా తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు ఇటుకలతో పకడ్బందీగా మూసివేయాలన్నారు. హాల్ లో ఇవిఎం, పోలింగ్ యంత్రాలు భద్రపర్చడానికి కావాల్సిన ఏర్పాట్లు వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన బ్యారికెటింగ్, ఇతర చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ల ఏర్పాటుపై చుట్టూ తిరిగి పరిశీలించారు. చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాత భవనంలో ఎన్నికల సంబంధ పనులు చేపట్టనుండడంతో, నిర్మాణం పూర్తయిన క్రొత్త భవనంలో మిగిలిన టాయిలెట్, ఇతర చిన్న చిన్న పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. విద్యార్థినులు దశరా సెలవుల అనంతరం తిరిగి పాఠశాలకు, కళాశాలకు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ఆలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రహమాన్, విద్యాశాఖ ఇఇ నాగశేషు, డిఇ వైకుంఠాచారి, తహసీల్దార్లు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, విద్యాశాఖ ఏఇ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.



## గడపగడపకు బీఎస్పీ

ఏన్కూరు, అక్టోబర్ 19(విజయం న్యూస్):

బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో ఆ పార్టీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ గురువారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఈ 10 సంవత్సరాలలో బహుజనులకు మొండి చెయ్యి చూపించారన్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గం 2009లో ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఏ పార్టీ మీద గెలిచినా, వాళ్ళ సొంత స్వలాభం కోసం అధికార పార్టీలో చేరి ప్రజలను అభివృద్ధి పరచకుండా అణగదుకుతున్నారన్నారు. అధికార పార్టీ అభ్యర్థి అయినా, ప్రతిపక్షాల పార్టీ అభ్యర్థి అయిన ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారన్నారు. విద్య, వైద్యాన్ని మరచి, మద్యం మీద ప్రజల దృష్టిని మళ్లించారు అని అన్నారు. బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు ఐదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తామని, రైతు బీమా ద్వారా ప్రతి పంటకు కనీస మద్దతు ధరలు తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు విత్తనాల నుండి విక్రయం వరకు ప్రభుత్వ రాయితీ కలుగజేస్తామని, ప్రతి మహిళా కార్మికులకు రైతులకు ఉచిత వాషింగ్ మిషన్ స్మార్ట్ ఫోన్స్ డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేస్తామని, మహిళా సంఘాలకు ప్రతి ఏట లక్ష రూపాయలు రుణాన్ని మంజూరు చేస్తామని, ప్రతి కుటుంబానికి 15 లక్షల ఆరోగ్య భీమాను అందిస్తామని, భూమి లేని ప్రతి పేద వారికి ఒక ఎకరం భూమిని మహిళలు పేరిట పట్టా చేయిస్తామనీ ఏనుకూరు మండల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తంబర్ల నరసింహారావు, వెంగల నరేష్, కాంపాటి రవి, మడుగుల శరత్, నారాపోగు ఉదయ్ వారియర్, మంద మోషే, బానోత్ రజిని, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి

- త్వరలో వైరాలో జాబ్ మేళా నిర్వహిస్తా
- వైరాభివృద్ధికి కృషి చేస్తా రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి
- మదన్ లాల్ ను గెలిపించుకోవాలి.. ఎంపీ నామ
- మదన్లాల్ ప్రచార ఖర్చులకోసం రూ.50 వేలు విరాళం అందించిన మహేష్ రెడ్డి



(వైరా - విజయం న్యూస్)

వైరా వైరా మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులో అయ్యప్ప స్వామి ఆలయంలో సమీపంలో ఉన్న అయలురి మహేష్ రెడ్డి నివాసంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్నా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రాజసభ సభ్యులు హెట్రో పార్థసారథి రెడ్డి ఎమ్మెల్యే రాములు నాయక్ వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ రైతు సమన్వ కమిటీ జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు రాజసభ సభ్యులు హెట్రో పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, త్వరలోనే వైరాలో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి అన్నారు. గతంలోనే వైరా నియోజకవర్గ పరిధిలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు భూమి కొనుగోలు చేశానని, నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కార్యకర్తలు పనిచేసే బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు అందరూ సంఘటితంగా పనిచేసే అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అధికారులు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహణ కల్గి ఉండాలి

### శిక్షణ తరగతుల్లో అధికారులకు సూచనలు చేసిన అధికారులు

ఖమ్మం, అక్టోబర్ 19(విజయంన్యూస్):

అధికారులు ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మధిర, పాలేరు నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్‌లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి విస్తృత పర్యటన



(ఖమ్మం రూరల్-విజయంన్యూస్):

జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ఖమ్మం రూరల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కస్నా తండాలో బానోతు వీరభద్రం, రంగమ్మ దంపతుల కుమారుడు వినోద్ కుమార్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో ఓ శుభకార్యానికి హాజరై చిన్నారిని దీవించారు. అదేవిధంగా వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఎంవీ.పాలెం, పల్లెగూడెం, రెడ్డి పల్లి తదితర గ్రామాల్లో పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గ్రామాల్లో ప్రజలకు వివరించి చైతన్య పరచాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, వై ఆర్ కే తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పొంగులేటి...

(కూసుమంచి-విజయం న్యూస్)

బంజార గిరిజనులను అవమానిస్తే ఊరుకునేది లేదని, పొంగులేటి నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని, లేకుంటా మూల్యం చెల్లించుకుంటారని కూసుమంచి మండల ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు. గురువారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గిరిజనుల సమావేశంలో గతంలో మదన్ లాల్ ఎమ్మెల్యే అభ్యర్థికి గెలిపించుకోమని అంటే మా గిరిజన్లో చిచ్చుపెట్టి ఎమ్మెల్యే రాములు నాయక్ కు దొంగ చాటున మద్దతు తెలిపి గెలిపించారు ఇది నీ సంస్కృతి అని ఆరోపించారు. మా గిరిజనులను చుక్కా ముక్కతో పోల్చిన నీకు ఈ పాలేరు గిరిజన బిడ్డలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గతంలో చాలామందిని ఎమ్మెల్యేలుగా ఓటేసి గెలిపించాము కానీ మా సేవాలాల్ గుడి నిర్మాణం కొరకు ఒక దేవుడి రూపంలో మాకు గుడి కట్టిస్తానని చెప్పి సొంత డబ్బులతో ల్యాండ్ కూడా కొనిచ్చారు.మంచి చేసే ఎమ్మెల్యేను మనం మరొకసారి గెలిపించుకుంటామన్నారు. గిరిజన సర్పంచులకు ఎంపీటీసీలు ప్యాకేజీ ఇచ్చి కొనుక్కోవచ్చు అంటూ అవహేళనగా మాట్లాడుతున్న నీకు ఈ ఎలక్షన్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. తండాలను గ్రామపంచాయతీ చేసింది కేసీఆర్ అని, ఈరోజు మాకు గిరిజనులు సర్పంచులు అయ్యారు అంటే అదొక కెసిఆర్ పుణ్యమేనని అన్నారు. పార్టీలకు అతీతంగా మా గిరిజనులు



ఐక్యంగా ఉండి గిరిజనులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు చేస్తున్న ఉపేందర్ రెడ్డి గెలుపును భుజాన వేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ జెడ్పిటిసి వడ్యా రామచంద్రన్ నాయక్, రైతు కన్వీనర్ బానోత్ రామ్ కుమార్ నాయక్, సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,బానోత్ నాగేశ్వరావు, మూడు కోటు,మంగాపురం తండ సర్పంచ్ భూక్య సుధాకర్,ఎంపీటీసీ మంగ్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, గిరిజన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజనుల పేరుతో సమావేశం పెట్టడం సిగ్గుచేటు: సురేష్ నాయక్


**తిరుమలాయపాలేం:** పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కూసుమంచి క్యాంపు కార్యాలయంలో గిరిజనులపై పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గిరిజన నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేయడం సిగ్గుచేటు అని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్నప్పుడు కళ్ళుండి చూస్తుండీ పోయారు కానీ ఏజాతికి ఏం చేయలేకపోయారని అన్ని రాజకీయ పార్టీలు రెడ్డిలకు టికెట్లను కేటాయిస్తుంటే వాళ్లకు జేజేలు కొడుతు జండాలు మోస్తున్నారే తప్ప మా జాతి టికెట్ ఎందుకు ఇవ్వరనీ,మాకు రావాల్సిన నిధులు ఏది మాకు కావలసిన హక్కుల ఏమని ప్రశ్నించలేని వాళ్లు మీరు అని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజనులకు ఏదో అన్నారని హడావిడి చేసి గిరిజనులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తే మిమ్మల్ని గ్రామాల నుండి తరిమి కొడతామని, గిరిజన గ్రామాల్లో టిఆర్ఎస్ సర్పంచులు చేసిన అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకునే విధంగా త్వరలో అన్ని సమాచారాన్ని మీడియా ముందుకు ప్రవేశపెడతామని ఇంకోసారి గిరిజనుల ముసుగులో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన ప్రజల్లో గందరగోళం నెలకొల్పాలనీ చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మీ రాజకీయాలు మీరు చూసుకోవాలి కానీ జాతీ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఉరుకోమనీ, నాయకులు తమ స్వార్థం కోసం జాతిని ఉపయోగించుకోవాలనీ చూస్తే మీకు రాజకీయంగానే బుద్ధి చెప్పాల్సి వస్తుందని అన్నారు

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

(పినపాక-విజయం న్యూస్ )



బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి సుమారు 70 కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన నూతన మెనూ పేస్టుకి ఆకర్షితులమై తాము ఇతర పార్టీల నుండి బి ఆర్ఎస్ లో చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జెడ్ పి టి సి,ఎంపీటీసీ, బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## భద్రాచలంలో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

(మొదటిపేజీ తరువాయి..)

భద్రాచలం నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకి ఏకగ్రీవ మద్దతు తెలిపిన చర్చి పాస్టర్స్ ఐక్యవేదిక సభ్యులను ఎమ్మెల్సీ తాతామధు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సర్వ మతాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారు. భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుని గెలిపించుకుంటామన్నారు. పాస్టర్ సీతారాములు అధ్యక్షతన దుమ్ముగూడెం మండలం, మహాదేవపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గం స్థాయి చర్చి పాస్టర్స్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్స్ ఐక్యవేదిక సభ్యులు మరియు దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు అన్నే సత్యనారాయణ, ఎంపీపీ రేసు లక్ష్మి , జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బిటిపిఎస్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించిన సీఈవో బుచ్చన్న

### అందమైన బతుకమ్మలతో అలరించిన మహిళలు

(పినపాక-విజయం న్యూస్)

తెలంగాణలో దసరా పండుగ ను పురస్కరించుకుని బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా వాడ వాడ లో నిర్వహిస్తారు. బతుకమ్మ సంబరాల సందర్భంగా భద్రాద్రి పవర్ ప్లాంట్ లో సి.ఈవో బుచ్చన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ప్లాంట్ లోని మహిళా కార్మికులు తీరొక్క పూలతో బతుకమ్మ లు పేర్చి .. ఎంతో భక్తి శ్రద్ధలతో ఆటలు ఆడారు.. మహిళ లతో పాటు ప్లాంట్ సి.ఈ బుచ్చన్న దంపతులు కలిసి కోలాటాలు ఆడి, బతుకమ్మలతో సందడి చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఈ, డీఈ ఇంజనీర్లు, ఇంజనీర్ల సంఘాలు, కార్మికులు, కార్మిక సంఘాలు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీజ్

(పినపాక-విజయం న్యూస్ )

పినపాక మండలంలో అక్రమంగా తరలిస్తున్న మద్యంను మణుగూరు ఎక్సైజ్ ఫ్లయింగ్ స్క్వాడ్ గోపి ప్రశాంత్ సీజ్ చేశారు. వివరాల్లోకెళ్తే ఏడుళ్లాబయ్యారం బార్ షాప్ నుండి అధిక మొత్తంలో మద్యం సీసాలను తీసుకెళ్తుండగా గమనించిన చెక్ పోస్ట్ సిబ్బంది సేజు చేసి పట్టుకున్నారు సీజ్ చేసిన మద్యం విలువ దాదాపుగా 25 వెయ్యిలా వరకు ఉంటుందని తెలిపారు ఎన్నికల నిబంధన ఉల్లంఘించి ఎవరైనా మద్యం సప్లై చేసినచో, విక్రయించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్లయింగ్ స్క్వాడ్ గోపి ప్రశాంత్ తెలిపారు స్థానిక రెస్టారెంట్లలో గాని ఏ చిల్లర దుకాణాల్లోనైనా మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ ఏ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

